Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(2), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ధమ్మపదం - పరిశీలన
## (పుష్ప వర్గం )

**Dr Samudrala Priskilla**
**Department of Telugu, Assistant Professor**
**Government College (A), Rajamahendravaram**
**East Godavari, 533103, Andhra Pradesh,**
**priskilla.samudrala@gmail.com, 7075091195**

**ఉపోద్ఘాతం:**

"ధమ్మపదం" సుత్త పిటకంలోనీ, ఖుద్దక నికాయలో భాగం. ఇది బుద్ధుని బోధనలు స్వయంగా విన్నవారు తెలియజేసిన 423 గాథల సంకలనంగా కన్పిస్తుంది. ఇరవై ఆరు వర్గాలు ఉంటాయి. ఈ గాథలు పాళీ భాషలో రాయబడ్డాయి. ప్రస్తుతం ఈ వ్యాసం రెండవ వర్గమైన "అప్పమాద వర్గం" ఆధారంగా పరిశీలించబడుతుంది. ఈ ధమ్మపదం ఆసియా దేశాల్లో బాగా వ్యాప్తి చెందింది. శ్రీలంక, థాయ్‌లాండ్లో, ఆంధ్ర ప్రాంతంలో బౌద్ధ ధమ్మ ప్రభావం కనిపిస్తుంది.తెలుగులో అనువాదాలలో శ్రీమోక్షానంద స్వామి వారి అనువాదం నుంచి గాథలు స్వీకరించడం జరిగింది. ధమ్మపదంలోని నాల్గవ వర్గం అయిన పుష్పవర్గం గురించి పరిశీలించిన అంశాలు ఈ వ్యాసంలో కన్పిస్తాయి.

కీలకపదాలు:

యమలోకం, (సదేవకం) దేవలోకం, పఠవి (భూమి), మారుడు, మృత్యు రాజు (మచ్చురాజు), వరద (ఓఘ), (అవిజ్జ) అజ్ఞానం, (భమరో) తుమ్మెద, (పుప్ఫం) పువ్వు, (వణ్ణగంధం) రంగు పరిమళం, (గామే) గ్రామం, (అహేఠయం) అహింస, (వణ్ణవంతం) రంగు, (సగంధకం) సువాసన, అవేక్షేయ్య, (అఫలా) నిష్ప్రయోజనం, (కయిరా) మాల అల్లడం, (పుప్ఫగంధో) పూల పరిమళం, (పటివాతం) గాలివాటం, (సప్పురిసో) సత్పురుషులు, తగరము (ఇది ఒక రకమైన సుగంధ మొక్క), చందనం, మల్లికా, (సంకారధానస్మిం) చెత్త కుప్ప.

సామాజిక అంశాలు:

మాలలు కట్టే వారు, వారి నైపుణ్యం గురించి ఈ వర్గంలో సకారాత్మకంగా గుర్తించబడింది. పూల తోటలు, తోటలో తిరిగే తుమ్మెదలు, పూలమాలలు, ఎండమావులు, నీటి బుడగలు, నీటి అలల నురగ, వరద, గ్రామాలు, చందనము, తగరము, కలువ, మల్లెపూలు వంటి వాటి భావనలు చూస్తె వారి నిశిత పరిశీలనకు, జీవన విధానానికి, ఆనాటి సామాజిక జీవనానికి, పర్యావరణ స్పృహకు, నైతిక విలువలకు, సాక్ష్యాధారాలుగా నిలుస్తాయి. భూలోకం, దేవలోకం, యమలోకం, మృత్యు రాజు, మారుడు, ప్రస్తావించబడటం వారి నమ్మకాలను గుర్తు చేస్తాయి.

**వివరణ - ప్రస్తావన:**

ఈ కింది పట్టికను పరిశీలించవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(2), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in




బౌద్ధ ధర్మ గ్రంథమైన ధమ్మపదంలోని పుష్పవర్గంలో 44వ గాథను చూస్తే మనిషి జీవితాన్ని అందమైన మాల కట్టే విధానంతో పోల్చబడింది. మానవ నివాసం అయిన భూమిని, యమలోకాన్ని, దేవలోకాలను జయించే వారు ఎవరైనా ఉన్నారా? నైపుణ్యంతో మాలకట్టేవాడు అందమైన పూలను ఏరి మాలగా ఎలా గుచ్చుతాడో, అలాగే ధర్మ మార్గంలోని సూత్రాలను, ఈ సత్యాలను ఎవరు గ్రహిస్తారు? అని ప్రశ్న ఉదయిస్తుంది. అంటే జ్ఞాని ఈ లోకం నుండి 'ధర్మాన్ని' గ్రహించి తన జీవితాన్ని మాలగా మలచుకోవాలి అని రూపకాలంకార ప్రాయంగా తెలుస్తుంది. .

పుష్పాలను గుర్తించడం - ధర్మాన్ని పాటించడం:

మాల కట్టే వాడు తోటలోకి వెళ్ళినప్పుడు, ఏ పువ్వు మాల కట్టడానికి యోగ్యమైనదో, ఏది కాదో వెంటనే గుర్తిస్తాడు. అలాగే 'శేఖుడు' లేదా సాధకుడు ఏది ధర్మమో, ఏది అధర్మమో గుర్తించి, ధర్మాన్ని మాత్రమే స్వీకరిస్తాడు. ఇక్కడ ధర్మ మార్గంలోని చెప్పబడ్డ నిర్వాణానికి దారిచూపే 37 ధర్మాలను సాధకుడు ఒక్కొక్కటిగా ఏరి మాలలా కూర్చుకుంటాడని గ్రహించాల్సిన అంశం. మజ్ఝిమ నికాయలోనూ 'శేఖసుత్త'లో శిష్యుడు పాటించవలసిన క్రమశిక్షణ, పొందవలసిన జ్ఞానం గురించి వివరించబడింది. ''భూమి-యమ-దేవలోకాలను ఎవరు జయిస్తారు?" అనే ప్రశ్నకు ఇక్కడ "సత్య అన్వేషి (శేఖో)" అని సమాధానం చెప్పడం ద్వారా, జ్ఞాన సముపార్జనలో వ్యక్తిగత సాధన, వివేకం ఎంత ముఖ్యమో తెలియాల్సిన అంశం.

మారుడు - పుష్ప బాణాలు:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(2), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

46వ గాథలో శరీరం నీటి బుడగ, ఎండమావి లాంటిదని తెలుసుకుని, మారుడు (కామదేవుడు) విసిరే పుష్ప బాణాలను అంటే ఇంద్రియ సుఖాల పట్ల వ్యామోహాన్ని తుంచివేసి, మృత్యురాజు కంటపడకుండా ఆవలి తీరానికి (నిర్వాణానికి) చేరుకోమని ఉద్బోధిస్తుంది. ఇక్కడ మారుడు ప్రతీకాత్మకంగా కనిపించే పాత్ర. ఫేణ సుత్తలో శరీరాన్ని 'నురుగు'తో, 'నీటి బుడగ'తో, 'ఎండమావి'తో పోల్చుతూ వివరించబడడం గమనార్హం. అట్టకథలోనూ భిక్షువు అడవిలో ధ్యానం చేస్తూ, నీటిపై వచ్చే నురుగు బుడగలు పుట్టి క్షణంలో అంతమవ్వడం చూసి శరీర తత్వాన్ని గూర్చి జ్ఞానోదయం పొందుతాడు. శరీరం నశ్వరత్వాన్ని గుర్తించినవాడు మాత్రమే 'మారుడి' మాయాజాలం నుండి బయటపడగలడు అని గమనించొచ్చు.

పుష్పాలు - తాత్కాలిక సుఖాలు:

47వ గాథ ప్రకారం మానవ జీవితంలో లౌకిక సుఖాలపై దృష్టి పెట్టి ఏవిధంగా మృత్యువు పాలు అవుతారో తెలియజేయబడింది. ఉధృతంగా ప్రవహించే వరద నిద్రిస్తున్న గ్రామాన్ని ఎలాగైతే ముంచెత్తుతుందో, అలాగే ప్రాపంచిక భోగవిలాసాలలో మునిగిపోయిన మనిషిని 'మృత్యువు' అకస్మాత్తుగా కబళిస్తుందన్న ఉద్బోధలో మృత్యువు అకస్మాత్తుగా వచ్చే వరదతో పోల్చబడింది. గ్రామీణ జీవనం, వరదలు రావడం ఆనాటి సామాజిక వాస్తవిక పరిస్థితులకు అద్దం పడుతున్నాయి.

పుష్పాలపై తేనెటీగలు - గ్రామప్రజలలో మునులు:

49వ గాథలో ఒక తుమ్మెద పువ్వు యొక్క రంగుకు కానీ, దాని పరిమళానికి కానీ ఎటువంటి హాని కలిగించకుండా, కేవలం దాని నుండి మధువును మాత్రమే ఎలా స్వీకరిస్తుందో అలాగే ఒక ముని (జ్ఞాని) కూడా గ్రామంలో భిక్షాటన చేసేటప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తన జీవనాన్ని సాగించాలని చెప్పబడింది. ఈ పోలిక అహింస, సంయమనాన్ని గుర్తు చేస్తుంది. ఇది కేవలం భిక్షాటనకు మాత్రమే పరిమితం కాదు. ప్రకృతి వనరులను నాశనం చేయకూడదనే గొప్ప పర్యావరణ స్పృహ, సామాజిక బాధ్యత ఇందులో కనిపిస్తుంది.

పరిమళ పుష్పాలు - సుభాషితాలు:

రకరకాల రంగులతో నిండి మంచి సువాసనను కూడా వెదజల్లే పువ్వులు ఎంత శ్రేష్ఠమైనవో. అలాగే, మంచి మాటలు చెప్పడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టి వ్యక్తి పలికే మాటలు కూడా అంతే సార్థకమైనవిగా, ఫలప్రదమైనవిగా ఉంటాయి. ఇక్కడ పువ్వులు మంచి మాటలకు పోలికగా రూపించాబడ్డాయి.

పూలమాల - సత్కర్మలు:

53వ గాథలో ఒక పెద్ద పూల కుప్ప నుండి నైపుణ్యం కల మాలాకారుడు ఎన్ని రకాల అందమైన మాలలను అల్లగలడో, అలాగే మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ తమ జీవితమనే పూల రాశి నుండి సాధ్యమైనన్ని ఎక్కువ సత్కర్మలను ఆచరించాలని నీతిబోధకంగా చెప్పబడింది.

పూల పరిమళం - సత్పురుషుని కీర్తి (శీల గంధం):

54వ గాథలో "లోకంలోని పువ్వుల సువాసన కానీ, చందనపు పరిమళం కానీ, మల్లెపూల సువాసన కానీ గాలి వీచే దిశలోనే ప్రయాణిస్తాయి. అవి గాలికి ఎదురుగా వెళ్లలేవు. కానీ, శీలవంతుడైన సత్పురుషుని కీర్తి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(2), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అనే సుగంధం గాలికి ఎదురుగా కూడా ప్రయాణిస్తుంది. అన్ని దిశలా వ్యాపించి, లోకాన్ని పరిమళింపజేస్తాయి." ఇక్కడ సువాసన కీర్తి తో పోల్చబడింది. చందనము, తగరము, కలువ, మల్లెపూలు వంటి వాటన్నింటి సుగంధాల కంటే, సద్గుణము (శీలము) అనే సుగంధమే అత్యుత్తమమైనది అని గుణానికే ఎక్కువ ప్రాధాన్యత ధమ్మపదంలో ఇవ్వబడింది.

ముగింపు:

పుష్ప వర్గంలో చందనం - అత్యంత విలువైన సువాసన, తగరం - ఒక రకమైన పరిమళభరితమైన పొద, నీల కలువ - స్వచ్ఛతకు, అందానికి చిహ్నం, మల్లె - అతి త్వరగా వ్యాపించే సువాసన ఇవి ఆనాటి పర్యావరణ సహిత ప్రకృతి జీవన విధానానికి అద్దంపడతాయి. నైతిక విలువలను ధర్మబద్ధమైన జీవన విధానాన్ని జీవించడానికి నేటి కాలానికి ఉపయోగపడే మంచి ధర్మం ఈ ధమ్మపదంలో కన్పిస్తాయి.

<u>ఆదారగ్రంథాలు:</u>

1. ధమ్మ పదము - బుద్ధ గీత: చర్ల గణపతి శాస్త్రి, 1995, డిజిటల్ లైబ్రరీ.
2. ధమ్మ పదం - రత్నాకరం బాలరాజు, 1994, డిజిటల్ లైబ్రరీ.
3. ధమ్మ పదం - మోక్షానంద స్వామి (అనువాదం) 1983, డిజిటల్ లైబ్రరీ.
4. బౌద్ధ దర్శనం - కత్తి పద్మారావు, లోకాయుత ప్రచురణలు.
5. HE DHAMMAPADA; The Buddha's Path to Freedom,Translated from the Páli, by Acharya Buddharakkhita, Introduction by Bhikkhu Bodhi, Buddhist Publication Society, First BPS edition 1985. (1-29to 31)
6. Dhamma padam - Buddha Geeta: Charla Gnapathi Sastri, 1995, Digital Library
7. Dhamma padam - Ratnakaram BalaRaju, 1994, Digital Library
8. Dhamma padam - Mokshananda Samy (Telugu Transolation) 1983, Digital Library
9. Bouddha Darsanam - Katti PadmaRao, Lokayuta Publications.